ఆలయానికి సోలార్ వెలుగులు

- శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయం ఆవరణలో రూ.25 లక్షలతో సోలార్ సిస్టం ఏర్పాటు
- తగ్గిన విద్యుత్ బిల్లుల భారం



వెలిచాలలోని శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయం



దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్స్

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామం శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం సోలార్ వెలుగులతో మెరిసిపోతోంది. ప్రతీనెల దేవాలయానికి రూ.మూడువేల వరకు కరెంట్ బిల్లు చెల్లించాల్సి వచ్చేది. విద్యుత్ బిల్లుల భారం తగ్గించుకోవడానికి ఆలయ పాలక వర్గం సభ్యులు నాలుగేళ్ల క్రితం సోలార్ ప్యానెల్ సిస్టం ఏర్పాటు చేశారు. దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వీర్ల ప్రభాకర్‌రావుతో పాటు కుటుంబసభ్యులు సొంతంగా రూ.25 లక్షలు వెచ్చించి ఆలయం ఆవరణలో ప్రత్యేక సోలార్ సిస్టం ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఆలయానికి పూర్తి స్థాయిలో సోలార్ విద్యుత్ వినియోగిస్తున్నారు. దీంతో ఏడాది రూ.25 నుంచి రూ.35 వేల వరకు ఖర్చు ఆదా అవుతోంది. పూర్తి స్థాయిలో సోలార్ విద్యుత్‌ను వినియోగించుకోనే దేవాలయంగా శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయం ప్రస్తుతం ప్రసిద్ధి చెందడంతోపాటు ప్రత్యేక గుర్తింపు రానుంది. సోలార్ ప్యానల్స్‌ను ఏడాదిలో రెండు లేదా మూడు సార్లు శుభ్రం చేస్తారు. దీంతో మరింత శక్తివంతంగా ప్యానల్స్ విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

కరెంట్ బిల్లు ఎక్కువగా వచ్చేది



ప్రతీనెల కరెంట్ బిల్లు ఎక్కువగా వస్తుండేది. బిల్లుల భారం తగ్గించుకోవడానికి ప్రత్యేక ఆలోచన చేసి సొంతంగా రూ.25 లక్షలు వెచ్చించి నాలుగేళ్ల క్రితం దేవాలయం ఆవరణలో సోలార్ సిస్టం ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా చేస్తున్నాం.

– వీర్ల ప్రభాకర్‌రావు, చైర్మన్, శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయం

సంతోషంగా ఉంది



ఆలయానికి సోలార్ సిస్టం ద్వారా విద్యుత్ సరఫరా అవుతోంది. గతంలో చాలా కరెంట్ బిల్లు వచ్చేంది. ఇప్పుడు సాధారణ బిల్లు మాత్రమే చెల్లిస్తున్నాం. సోలార్ విద్యుత్ వినియోగిస్తున్న దేవాలయంగా ప్రసిద్ధి చెందడం పట్ల సంతోషంగా ఉంది.

– రామానుజం, ఆలయ పూజారి

క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలి

హుజూరాబాద్: విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ అన్నారు. గురువారం పట్టణంలో మండల మహాసభ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పలుచోట్ల పాఠశాలలు శిథిలావస్థకు చేరి కూలిపోయే దశలో ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సాయి నిఖిల్, కార్యదర్శిగా సందీప్ ఉపాధ్యక్షుడిగా నీరజ్, సోషల్ మీడియా కన్వీనర్‌గా కార్తీక్, సెక్రటరీగా రామ్‌చరణ్, శివాజీ, సభ్యులు గా శివాజీ, సిద్ధు, సాయితేజ, యశ్వంత్, రామ్ చరణ్, నిఖిల, శ్రీవర్ష, సాత్విక, కావ్య ఉన్నారు.

జిల్లా ఏర్పాటుకు కృషి చేయాలి

హుజూరాబాద్: పీవీ జిల్లా ఏర్పాటుకు కృషి చేయాలని కోరుతూ గురువారం రాజ్యసభ మాజీ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావుకు హుజూరాబాద్ పీవీ జిల్లా సాధన సమితి నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జేఏసీ నాయకులు రవీందర్‌రావు, హనుమంతుగౌడ్, పాపిరెడ్డి, రత్నం, రవీందర్ రెడ్డి, శేఖర్, ప్రభాకర్, స్వామిరెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకటరాజం, సదానందం, రామ్‌రాజేశ్వర్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే సంక్షేమ పథకాలు అమలు

వీణవంక: తెలంగాణ ఏర్పడిన తర్వాతనే సీఎం కేసీఆర్ చొరవతో రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, బతుకమ్మ పండుగకు గుర్తింపు వచ్చిందని ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండలంలోని లస్మక్కపల్లి గ్రామంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీఆర్‌ఎస్‌పై ఎన్ని ఆరోపణలు చేసిన ప్రజలు పట్టించుకునే స్థితిలో లేరని అన్నారు. కార్యక్రమంలో శంకర్ రెడ్డి, రమ్య, శ్రీనివాస్, సంపత్, రాజయ్య, బాల కొండయ్య, కుమారస్వామి, ఉన్నారు.

ఆర్థికసాయం

గంగాధర: మండలంలోని గంగాధర, కాసారం గ్రామాలకు చెందిన ఇరువురు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సతీమణి సుంకె దీవెన గురువారం ఆర్థిక సాయం, బియ్యం పంపిణీ చేశారు. గంగాధరకు చెందిన సంపగి రాము కుటుంబానికి రూ.ఐదువేలు, యాభై కిలోల బియ్యం అందజేసి కుమారుల చదువుకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కాసారంకు చెందిన న్యాతరి దుర్గ పోచయ్య కుటుంబానికి రూ. ఐదువేలు, ఇరవై ఐదుకిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ఎల్లయ్య, నవీన్‌రావు, దామోదర్, శివశంకర్, మధుసూదన్, శ్రీనివాస్, అజయ్, అనిల్, అఖిల్ పాల్గొన్నారు.

సన్మానం

గన్నేరువరం: కానిస్టేబుల్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన యువకులను గురువారం గన్నేరువరంలో బీఆర్‌ఎస్ నాయకుడు న్యాత సుధాకర్ ఆధ్వర్యంలో సన్మానించారు. ముత్యం అకిల్‌గౌడ్ టీఎస్‌ఎస్‌పీ కానిస్టేబుల్, కొట్టె మౌనిక, కొట్టె సాయికృష్ణ, కనకలక్ష్మి సివిల్ కానిస్టేబుల్, మీసం మహేశ్, కవ్వంపల్లి పవన్ ఆర్మీ జనరల్ డ్యూటీ ఉద్యోగాలు సాధించారు. వీరితోపాటు తల్లిదండ్రులను సన్మానించారు. గ్రామశాఖ అధ్యక్షుడు ప్రభాకర్, యువకులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఫలితాల్లో సత్తాచాటిన యువకులు

వీణవంక: పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో మండలంలోని వివిధ గ్రామాల నుంచి 12మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. మామిడాలపల్లి నుంచి ముగ్గురు, బేతిగల్ నుంచి ఇద్దరు, కనపర్తి నుంచి ఐదుగురు, ఇతర గ్రామాల నుంచి ఇద్దరు సత్తాచాటారు. మామిడాలపల్లిలో ఒకరు ఎస్సై, ముగ్గురు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. జడ్పీటీసీ వనమాల సాధవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రఘుపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు తిరుపతిరెడ్డి, మధుకర్‌రెడ్డి, మదుసుదన్‌రెడ్డి, రవీందర్‌రావు అభినందించారు.

గ్రంథాలయ చైర్మన్‌కు వినతి

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని కాట్రపల్లి సర్పంచ్ కాసగొని నిరోషాకిరణ్ గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్‌గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలోని గ్రంథాలయంలో బుక్స్, పెయింటింగ్, ఫర్నిచర్ సమకూర్చాలని విన్నవించారు.

నేడు తిమ్మాపూర్‌కు మంత్రి హరీశ్‌రావు రాక

తిమ్మాపూర్: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు శుక్రవారం తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామానికి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్ తెలిపారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్‌తో కలిసి గ్రామంలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. మండలంలోని, ప్రజాప్రతినిధులు, కో ఆప్షన్ సభ్యులు, సింగిల్ విండో సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు, బీఆర్‌ఎస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అన్ని అనుబంధ విభాగాలవారు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

గోపాల్‌రావుపేటను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి



రామడుగు: రాస్తారోకో నిర్వహిస్తున్న గ్రామస్తులు



గంగాధర: నిరసన దీక్షలో గ్రామస్తులు

రామడుగు: గోపాల్‌రావుపేటను మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గురువారం గ్రామ ప్రధాన చౌరస్తా వద్ద గ్రామస్తులు ఆందోళన, రాస్తారోకో నిర్వహించారు. చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అసెంబ్లీలో గోపాల్‌రావుపేట గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రస్తావించినప్పటికీ నేటికి కార్యరూపం దాల్చలేదని, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను కలిసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం లేదన్నారు. దాదాపుగా 40 గ్రామాలకు ప్రధాన కూడలిగా గోపాల్‌రావుపేటను తక్షణం మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్యప్రసన్న, ఉపసర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, పలు పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గంగాధర: తమ గ్రామాన్ని గంగాధర మండలం నుంచి తొలిగించి కొత్తపల్లి మండలంలో చేర్చాలని డిమాండ్ చేస్తూ మండలంలోని ఒద్యారం గ్రామస్తులు గురువారం నిరసన దీక్ష చేపట్టారు. గంగాధర మండలానికి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ చొరవ తీసుకొని గ్రామాన్ని కొత్తపల్లి మండలంలో కలపాలన్నారు. సమస్య పరిష్కారమయ్యే వరకు దీక్ష చేస్తామన్నారు. మొదటి రోజు దీక్షలో సర్పంచ్ మునుకుంట్ల సంపత్, మాజీ సర్పంచ కూనబోయిన సత్తయ్య, పారువెల్ల హన్మంతరావు, బాలసంకుల అనంతరావు,కవ్వంపల్లి కొంరయ్య, ఎల్లయ్య, చారి, రామారావు, లచ్చయ్య, మధు, రవి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట: అన్నివర్గాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ముదిరాజ్, బెస్త, గీత కార్మికుల సంఘం భవనాలకు భూమిపూజ, మున్సిపల్ పరిధి కొత్తపల్లిలో రజకుల కోసం నిర్మించిన అత్యాధునిక దోబీ ఘాట్‌లను ప్రారంభించారు. ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, వైస్ చైర్ పర్సన్ స్వప్న, పీఏసీఎస్ చైర్మన్ సంపత్, కౌన్సిలర్లు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండలంలోని చిన్నికోమటిపల్లి గ్రామంలో రేణుకాఎల్లమ్మ, పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణాలకు, ఎస్సీ కమ్యూనిటీహాల్ పనులకు కౌశిక్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. సర్పంచ్ సరోజన నాగయ్య, చుక్క రంజిత్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ముదిరాజ్‌సంఘం సభ్యులు పాల్గొన్నారు.



ధోబీ ఘాట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్: పీవీ జిల్లా ఏర్పాటుకు కృషి చేయాలని కోరుతూ కౌశిక్‌రెడ్డికి పీవీ జిల్లా సాధన సమితి నాయకులు వినతిపత్రం సమర్పించారు. స్పందించిన కౌశిక్‌రెడ్డి జిల్లా ఏర్పాటుకు తనవంతు బాధ్యత ఉంటుందని తెలిపారు.

స్టడీ మెటీరియల్ అందజేత



చొప్పదండి: విజ్ఞాన జ్యోతి కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరుగురు విద్యార్థులకు, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయానికి చెందిన 20 మందికి ఒక్కొక్కరికీ రూ.8 వేల విలువైన స్టడీ మెటీరియల్ గురువారం పంపిణీ చేశారు. నవోదయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ మంగతాయారు, కోఆర్డినేటర్ అబ్దుల్ రహమాన్‌తో కలిసి అందజేశారు. ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థులకు ఐఐటీ, నీట్ తదితర పోటీ పరీక్షలకు స్టడీ మెటీరియల్ ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ శ్వేత, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న యాదవ సంఘం సభ్యులు

తిమ్మాపూర్: కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ అలుగునూర్‌లో గురువారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్ సల్ల శారదరవీందర్, పొరండ్ల సింగిల్ విండో చైర్మన్ స్వామిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు జాప శ్రీనివాస్‌రెడ్డి, సల్ల మహేందర్, యాదవ సంఘం అధ్యక్షుడు చౌదరి పర్శరాములు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జిమ్ సెంటర్ ప్రారంభం



జిమ్ సెంటర్ ప్రారంభిస్తున్న సీఐలు, ఎస్సై

తిమ్మాపూర్: మండల కేంద్రంలో ఈ లైట్ ఫిట్నెస్ జిమ్ సెంటర్‌ను తిమ్మాపూర్, మానకొండూరు సీఐలు ఇంద్రసేనారెడ్డి, రాజ్‌కుమార్ గురువారం ప్రారంభించారు. ప్రతీ ఒక్కరికి ఫిజికల్ ఎక్సర్సైజ్‌లతో పాటు వ్యాయామం తప్పనిసరి అని, గుండెపోటుకు గురి కాకుండా ఉదయం గంటసేపు వాకింగ్ చేయడం మంచిదన్నారు. కార్యక్రమంలో ఎల్‌ఎండీ ఎస్‌ఐ ప్రమోద్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్‌రెడ్డి, నాయకుడు సంపత్, నిర్వాహకుడు దేవిశ్రీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం



సన్మానిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

హుజూరాబాద్: పట్టణంలోని గ్రంథాలయంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని గురువారం ఉపాధ్యాయులను సన్మానించారు. సీనియర్ రిటైర్డ్ టీచర్లు అంగారిక రాజన్న, రిటైర్డ్ ప్రిన్సిపాల్ శీలంశెట్టి వీరయ్యను రిటైర్డ్ టీచర్లు, ఉద్యోగులు సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్‌ఎం ఇనుగాల సూర్యనారాయణ, హౌసింగ్ ఏఈ సయ్యద్ మునీరుద్దీన్, ఉద్యోగులు పుల్లాచారి, గంగిశెట్టి జగదీశ్వర్, రుద్రారపు ఎల్లయ్య, బరగాల రాజయ్య, గుర్రం యాదగిరి, తిరునగరి రమేష్, సోదమల్ల సారయ్య, పాఠకులు పాల్గొన్నారు.

జమ్మికుంట: విద్యార్థులు నిరంతరం అధ్యయనం చేయాలని, విద్య సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్, ఫ్యాకల్టీ ఫోరం అధ్యక్షుడు ఎడమ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఫ్యాకల్టీ ఫోరం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందినప్పుడే దేశం పురోగమిస్తుందని, ప్రభుత్వాలు ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ రామ్మోహన్‌రావు, లైబ్రేరియన్ బీంరావు, అధ్యాపకులు రేణ ఈశ్వరయ్య, అరుణ్‌రాజు, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, సుష్మ, ప్రశాంత్, అరుణ్‌రావు, సాయి, శ్రీనివాస్, నాన్ టీచింగ్ స్టాఫ్ ప్రశాంతి, రఘు, మహేందర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు, అభివృద్ధి గెలిపిస్తాయి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

సైదాపూర్: హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధిస్తానని ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలే గెలిపిస్తారని అన్నారు. గురువారం మండలంలోని ఎలబోతారం నుంచి సైదాపూర్ మండల కేంద్రానికి బైక్ ర్యాలీ నిర్వహించారు. వెన్కెపల్లిలో పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎంఆర్‌ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులు, బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. అనంతరం వెంకటేశ్వర్లపల్లి, రాయికల్ తండాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఈకార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ గోపాల్‌రావు, ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండోల చైర్మన్లు తిరుపతిరెడ్డి, వెంకటరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గణేశ్, పార్టీ మండల అధ్యక్షుడు రాజయ్య, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచులు పద్మజ, అక్షయ, యుగేందర్‌రెడ్డి, కొమురయ్య, కాంతమ్మ, సుశీల, శిరీష, సుమలత, రాములు, రాజిరెడ్డి, ఎంపీ టీసీ ఓదేలు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎలకపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



హుజూరాబాద్: పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి గోస్కుల అజయ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని నిరుద్యోగులను మోసం చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగులను పేపర్ లీకేజీలతో వారి భవిష్యత్‌ను అంధకారం చేస్తున్నారని, లీకేజీలకు ముఖ్యమంత్రి బాధ్యత వహించి, టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయాలన్నారు. నిరసనలో నాయకులు తేజ, రాజు, విజయ్, వినయ్, అనురాగ్, సోను, వివేక్, అభినయ్, అరుణ్, అజయ్, సత్యనారాయణ, రాహుల్ పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ



హుజూరాబాద్: పట్టణంలోని 28వ వార్డులో మహిళలకు గురువారం బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారె అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం దసరాకు చీరలు అందజేస్తుందన్నారు. వార్డుల వారీగా పంపిణీ జరుగుతుందన్నారు. కమిషనర్ సమ్మయ్య, ప్రజలు ఉన్నారు.

విద్యార్థులకు పేట్లు పంపిణీ



శంకరపట్నం: మండలంలోని రాజాపూర్ ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం ప్లేట్లు పంపిణీ చేశారు. తాడికల్ గ్రామానికి చెందిన యూత్‌సభ్యులు సాయిచరణ్, దుస్స సాగర్, అన్నపూర్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్లు అందజేశారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అల్వాల మల్లేశం మృతి దళిత సంఘాలకు తీరనిలోటు



తిమ్మాపూర్: మండలంలోని రామకృష్ణకాలనీకి చెందిన అంబేద్కర్ సంఘం నాయకుడు, దళిత సంఘాల నేత అల్వాల మల్లేశం మృతి తీరనిలోటని రామకృష్ణకాలనీ సర్పంచ్ మీసాల అంజయ్య, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు బోయిని కొమురయ్య, మాతంగి శంకర్, పారునంది జలపతి అన్నారు. అనారోగ్యంతో గురువారం మల్లేశం మృతిచెందగా మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, దళిత, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు మృతదేహానికి నివాళులర్పించారు. దళితులను చైతన్యపరచడంలో మల్లేశం కృషి ఎనలేనిదని, అంబేద్కర్ యువజన సంఘాలను ఏర్పాటు చేశారని గుర్తు చేసుకున్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేశారని పేర్కొన్నారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు, దళిత, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

వెంకటస్వామికి నివాళి



నివాళి అర్పిస్తున్న నాయకులు

జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న ఆధ్వర్యంలో గురువారం మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా)జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అహర్నిశలు పోరాటం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సదయ్య, నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ ఎండీ సలీం పాషా, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్రాన్, మండల అధ్యక్షుడు వాసా సుధీర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సలీం, యూత్‌నాయకులు, పాల్గొన్నారు.

బిల్లులు రావడం లేదని మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

శంకరపట్నం: మండల కేంద్రంలో గురువారం మధ్యాహ్న భోజన కార్మికులు ఆందోళన చేశారు. ఆరుమాసాలుగా బిల్లులు రావడంలేదని మండల వనరుల కేంద్రం ఎదుట ఆరోపించారు. వేతనాలు పెంచాలని 16రోజులుగా సమ్మెచేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, తమ సమస్యలు పరిష్కారమయ్యేవరకు ఆందోళన కొనసాగిస్తామన్నారు. ఈకార్యక్రమంలో పిట్టల సమ్మయ్య, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



రామడుగు: మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు గురువారం కాంగ్రెస్‌లో చేరారు. టీపీసీసీ అధికార ప్రతినిధి, చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ మేడిపల్లి సత్యం తిర్మలాపూర్‌లో పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బి. తిరుపతి, ఎంపీటీసీ హరీశ్, నాయకులు శ్రీనివాస్, శంకర్, లక్ష్మణ్, మల్లేశ్, ప్రశాంత్‌కుమార్, సోను పలువురు పాల్గొన్నారు.

ప్రొజెక్టర్, సౌండ్ బాక్స్ వితరణ



గన్నేరువరం: మండలంలోని చీమలకుంటపల్లె ప్రభుత్వ పాఠశాలకు గ్రామానికి చెందిన దానబోయిన రామయ్య (సైంటిస్ట్) గురువారం రూ.25,800 విలువ గల ప్రొజెక్టర్, సౌండ్‌బాక్స్‌ను వితరణ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు బామండ్ల రవీందర్, బీఆర్‌ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కుసుంభ నవీన, సర్పంచ్ కర్ర రేఖ, హెచ్‌ఎం చంద్రశేఖర్, ఉపసర్పంచ్ జంగిటి ప్రకాశ్, దానబోయిన లక్ష్మయ్య, కార్యదర్శి అజయ్, ఎస్‌ఎంసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.